శనివారం 6 జూలై 2024
https://www.telugudesam.org



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

బాబు రాకతో
## పులకించిన భాగ్యనగరం
- హైదరాబాద్‌లో చంద్రబాబుకి ఘనస్వాగతం
- భారీగా తరలివచ్చిన నేతలు, కార్యకర్తలు

9

## 14 ఏళ్ల టోరీల పాలనకు తెర
బ్రిటన్‌లో లేబర్ పార్టీ ఘనవిజయం
రిషి సునాక్ సారథ్యంలోని కన్జర్వేటివ్ పార్టీ ఘోర పరాజయం



కీర్ స్టార్మర్

బ్రిటన్ సార్వత్రిక ఎన్నికల్లో లేబర్ పార్టీ ఘన విజయం సాధించింది. 14 ఏళ్ల కన్జర్వేటివ్ (టోరీ)ల పాలనకు తెరపడింది. భారత సంతతికి చెందిన రుషి సునాక్ సారథ్యంలో ఎన్నికల బరిలో దిగిన టోరీలు ఘోర పరాజయం పాలయ్యారు. లేబర్ పార్టీ నేత కీర్ స్టార్మర్ బ్రిటన్ నూతన ప్రధానిగా బాధ్యతలు చేపట్టనున్నారు.

- పూర్తి కథనం 3లో..


# డెవిల్‌కు చెక్ పెట్టాం..



ఏపీలో ఎలాంటి ఇబ్బందులు ఉండవన్న చంద్రబాబు
- రాష్ట్ర పునర్నిర్మాణమే లక్ష్యంగా పనిచేస్తాం
- సహకరించాలని కేంద్రాన్ని కోరాం
- దశలవారీగా త్వరితగతిన అమరావతిలో నిర్మాణాలు
- మానవ వనరులే మూలధన పెట్టుబడిగా సంపద సృష్టి లక్ష్యం
- రెండు తెలుగు రాష్ట్రాలకు సమన్యాయమే మా విధానం

2 లో

## విభజన అంశాలే అజెండా
నేడు తెలుగు రాష్ట్రాల సీఎంల భేటీ





- హైదరాబాద్‌లోని ప్రజాభవన్ వేదిక
- సీఎస్, సీఎంఓ అధికారులు కూడా రావాలన్న చంద్రబాబు
- పూర్తి వివరాలతో నోట్ సిద్ధం చేయాలని ఆదేశం

- పూర్తి కథనం 2లో..



అప్పుల్లో కూరుకుపోయాం
## ఆర్థికంగా చేయూత ఇవ్వాలి
- ఆర్థిక మంత్రి నిర్మలకు ఏపీ సీఎం చంద్రబాబు వినతి

3 లో

## పొలిటికల్ పెన్‌కౌంటర్



రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రుల భేటీకి ప్రజాభవన్ సిద్ధమైంది. రాష్ట్ర విభజన తరువాత పెండింగ్‌లోవున్న కొన్ని అంశాలపై ప్రభుత్వాధినేతలు ఇద్దరూ చర్చించనున్నారు. అంతకుమించి పరస్పర సహకారంతో రాష్ట్రాల సర్వతోముఖాభివృద్ధి సాధనకు సంబంధించిన అంశాలనూ చర్చించొచ్చని అంటున్నారు.

మనసువిప్పి మాట్లాడితే
బలపడదా బంధుత్వం!
మిగిలివున్న చిక్కులన్ని
కాకపోవు.. మటుమాయం!

ఇచ్చిపుచ్చుకొంటేనే
తొలగు కదా సమస్యలు-
భేటీలకు సిద్ధమాయె.
తెలుగు రాష్ట్ర సీఎంలు!

బాబుపైన రేవంతుకు
భలే.. గొప్ప గౌరవం!
అనుమలంటె చంద్రన్నకు
అంతులేని వాత్సల్యం!!

ప్రజాభవను వేదికగా
సాగునంట మాటలు!
ఉభయ తారకం కదా
చారిత్రక చర్చలు!!

-మహాదేవ

## 9 నెలల్లో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ క్వార్టర్లు పూర్తి



- అధికారులు సంసిద్ధత వ్యక్తం చేశారన్న స్పీకర్ అయ్యన్న
- అమరావతిలో నిర్మాణంలో ఉన్న భవనాల పరిశీలన
- గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో రూ.300 కోట్ల అదనపు భారం పడుతోందని వ్యాఖ్య
- ఐదేళ్లలో అసెంబ్లీ భవనాలకు కనీసం సున్నం కూడా వేయలేదని విమర్శ

- వివరాలు 7 లో..

## పారిశ్రామికవేత్తల్లో నమ్మకాన్ని పెంచేలా చర్యలు
- పూర్వపు ఇన్వెస్ట్‌మెంట్ పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకురండి
- విశాఖ, పరిసరాల్లో భూలభ్యతపై నివేదిక ఇవ్వండి
- ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ అధికారులకు మంత్రి లోకేష్ ఆదేశం

4

## ప్రజాప్రతినిధి అంటే సేవకుడని నిరూపిస్తున్న లోకేష్



- ప్రజాదర్బార్‌తో సరికొత్త సాంప్రదాయానికి యువనేత నాంది
- 12వ రోజు మంత్రి నారా లోకేష్‌ను కలిసి విన్నపాలు

- పూర్తి కథనం 5లో..

## పర్యావరణ హితంగా పరిశ్రమలు



- నిబంధనల అమలుపై నిర్వాహకులకు అవగాహన కల్పించాలి
- స్వచ్ఛమైన గాలి, నీరు ప్రజల హక్కు
- కాలుష్య నియంత్రణపై ఎప్పటికప్పుడు సమీక్షించాలి
- అధికారులతో సమీక్షలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశం

8

### జగన్ రెడ్డిని ఇక జనం నమ్మరు
టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా ధ్వజం
- వివరాలు 7 లో..

### నాయకుడు - ప్రతినాయకుడు
మంత్రి నారా లోకేష్ ఆసక్తికర ట్వీట్
- వివరాలు 4 లో..

### అమరావతికి ఎంపీ అప్పలనాయుడు తొలినెల జీతం విరాళం
- వివరాలు 2 లో..

### జగన్ రెడ్డి నోరు అబద్ధాల పుట్ట
టీడీపీ నేత వర్ల రామయ్య మండిపాటు
- వివరాలు 8 లో..

చైతన్యరథం

# డెవిల్‌కు చెక్ పెట్టాం..

## ఏపీలో ఎలాంటి ఇబ్బందులు ఉండవన్న చంద్రబాబు

- రాష్ట్ర పునర్నిర్మాణమే లక్ష్యంగా పనిచేస్తాం
- సహకరించాలని కేంద్రాన్ని కోరాం
- దశలవారీగా త్వరితగతిన అమరావతిలో నిర్మాణాలు
- మానవ వనరులే మూలధన పెట్టుబడిగా సంపద సృష్టి లక్ష్యం
- రెండు తెలుగు రాష్ట్రాలకు సమన్యాయమే మా విధానం



న్యూఢిల్లీ: ఐదేళ్ల పాటు రాష్ట్ర పునర్నిర్మాణమే లక్ష్యంగా పనిచేస్తామని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. రెండ్రోజుల ఢిల్లీ పర్యటన సందర్భంగా ఆయన శుక్రవారం మీడియాతో మాట్లాడారు. ఐదేళ్ల జగన్ పాలనతో ఏపీకి సరిదిద్దలేనంత నష్టం జరిగిందన్నారు. మళ్లీ జగన్ వస్తే ఎలా అని అన్ని వర్గాలు అడుగుతున్నాయని, అయితే డెవిల్‌ని(దెయ్యం) నియంత్రించామని, ఇకపై ఎవరికీ ఎలాంటి ఇబ్బంది ఉండదని చంద్రబాబు వ్యాఖ్యానించారు. దక్షిణాదిలో ఏ రాష్ట్రానికీ లేని గొప్ప వనరులు ఏపీకి ఉన్నాయి. నదుల అనుసంధానంతో అద్భుతాలు సాధించవచ్చు. కేంద్రం నుంచి ఎలాంటి పదవులూ ఆశించలేదు. గతంలో వాజ్‌పేయీ ప్రభుత్వంలోనూ పదవులు ఆశించలేదు. ఏడు మంత్రి పదవులు తీసుకోవాలని వాజ్‌పేయీ కోరినా అంగీకరించలేదు. ఎన్డీయే పార్టీలతో సత్సంబంధాల కోసమే అప్పుడు స్పీకర్ పదవి తీసుకున్నామన్నారు. ఇప్పుడు కూడా ఎన్డీయే ఇచ్చిన రెండు మంత్రి పదవులతో సంతోషంగానే ఉన్నామని తెలిపారు.

### జగన్ పాలనతో అమరావతి ఆకర్షణ తగ్గింది

గత ఐదేళ్ల జగన్ పాలనతో అమరావతిపై ఉన్న ఆకర్షణ కొంతవరకు తగ్గిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. అమరావతికి కోల్పోయిన ఆకర్షణను తిరిగి తీసుకురావడమే ప్రధాన ధ్యేయంగా పని చేస్తామన్నారు.

135 ప్రభుత్వ కార్యాలయాలు అమరావతిలో ఏర్పాటు కాబోతున్నాయని చంద్రబాబు వెల్లడించారు. అమరావతికి అవసరమైన ప్రాథమిక మౌలిక వసతులన్నీ కల్పిస్తామని, త్వరలోనే ఐకానిక్ బిల్డింగ్స్ సహా అన్ని కార్యాలయాల నిర్మాణాలను పూర్తి చేయబోతున్నామని తెలిపారు. వివిధ దశల్లో నిర్మాణాల్లో ఉన్నటువంటి భవనాలను తొలుత పూర్తి చేస్తామని, దశలవారీగా అమరావతిలో అన్ని నిర్మాణాలను త్వరితగతిన చేపడతామని సీఎం చంద్రబాబు స్పష్టత ఇచ్చారు. గత ఐదేళ్లుగా జరిగిన నష్టం నుంచి బయటికి రావాలని, అందుకు అను గుణంగా రాష్ట్రాన్ని నిలబెట్టేందుకు సహకారం ఇవ్వాలని కేంద్రాన్ని కోరామని ఆయన వివరించారు. దావోస్‌లో జరిగే పెట్టుబడుల సదస్సుకు తప్పకుండా హాజరవు తానని ఆయన ప్రకటించారు. దేశంలో ఏదైనా కొత్త విధానం తీసుకురావడానికి కమిటీకి నేతృత్వం వహి స్తారా అంటే... అది అంతా అప్పటి అవసరానికి అనుగుణంగానే ఉంటుందని చంద్రబాబు స్పష్టత ఇచ్చారు. ఎన్డీఏ నాయకత్వం నుంచి ప్రతిపాదన ఉంటే అప్పుడు ఆలోచిస్తానని ఆయన చెప్పారు.

### కులగణన స్థానంలో నైపుణ్య గణన

రాష్ట్రంలో కులగణన స్థానంలో నైపుణ్య గణన చేపట్టాలని నిర్ణయించామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. దీనిపై క్యాబినెట్లో చర్చించి ఆమోదించామని, త్వరలో అన్ని మార్గదర్శకాలను విడుదల చేయబోతున్నామని ఆయన చెప్పారు. మానవ వనరులను మూలధన పెట్టుబడిగా మార్చి సంపద సృష్టించడమే లక్ష్యమన్నారు. స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక లక్ష్యాలతో నైపుణ్యానికి అనుగుణంగా ఉపాధి కల్పిస్తామని వివరించారు. ప్రతి కుటుంబంలో నైపుణ్యాలను క్రోడీకరించి వాళ్ల శక్తి సామర్థ్యాలే పెట్టుబడిగా సంపద సృష్టిస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు. దీనివల్ల ఎక్కడికో వెళ్లి ఒకరి కింద పని చేయడానికి అవసరం ఉండదని, ప్రతి కుటుంబం ఒక ఔత్సాహిక పారిశ్రామికులుగా రూపొందుతారని దీమా వ్యక్తం చేశారు.

తద్వారా ప్రతి కుటుంబ తలసరి ఆదాయం పెరుగుతుందని, పీపీపీ మోడల్ స్థానంలో పీ4 విధానం తీసుకురావాలి అనుకుంటున్నామని చంద్రబాబు వివరించారు. సంపదలో అత్యున్నత స్థానంలో ఉన్న వాళ్లు అట్టడుగున ఉన్న 20 శాతం మందికి చేయూత ఇచ్చేలా చేయడమే పీ4 లక్ష్యమని చంద్రబాబు వివరించారు.

### ఇరు రాష్ట్రాల ప్రయోజనాలు కాపాడతాం

తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డితో భేటీ నేపథ్యంలో సీఎం చంద్రబాబు ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. ఇరు రాష్ట్రాల ప్రయోజనాలు కాపాడాలన్నదే తన విధానమని, ఇరు రాష్ట్రాలకు సమన్యాయం చేయాలని, విభజన సమయంలో కూడా తాను అదే చెప్పానని అన్నారు. ఇప్పుడు కూడా రేవంత్‌రెడ్డితో సమావేశంలో ఇరు రాష్ట్రాల ప్రయోజనాలు దెబ్బతినకుండా సమస్యలు పరిష్కారం కావాలనే చర్చిస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు.

### దక్షిణాదిలో ఏ రాష్ట్రానికి లేనన్ని గొప్ప వనరులు

దక్షిణాదిలో ఏ రాష్ట్రానికి లేనన్ని గొప్ప వనరులు ఆంధ్రప్రదేశ్‌కి ఉన్నాయని చంద్రబాబు చెప్పారు. కృష్ణా, గోదావరి నదుల మధ్య ఆంధ్రప్రదేశ్ అంతా అనుసంధానమై ఉందని, ఒక్క గోదావరి నది నుంచే ఏటా సుమారు 3000 టీఎంసీల నీరు సముద్రం పాలవుతోందని ఆయన ప్రస్తావించారు. ఆ నీటిని వినియోగించుకోగలిగితే రాష్ట్రంలో అద్భుతాలు సృష్టించవచ్చునని విశ్వాసం వ్యక్తం చేశారు. నదుల అనుసంధానం పూర్తిస్థాయిలో చేయగలిగితే గోదావరి నుంచే దక్షిణాది రాష్ట్రాలన్నింటికీ నీటి సరఫరా చేయవచ్చునని అన్నారు. రానున్న ఐదేళ్లలో ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణమే లక్ష్యంగా పని చేస్తామని, గత ఐదేళ్ల దుష్పరిణామాల వల్ల రాష్ట్రానికి పూడ్చలేని స్థాయిలో నష్టం వాటిల్లిందని ఆయన వివరించారు. ప్రజలు ఎన్డీఏ కూటమికి అధికారం ఇచ్చారని, అందరం కలిసి రాష్ట్రాన్ని బాగు చేస్తామని చంద్రబాబు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలను గ్లోబల్ లీడర్లుగా తయారు చేయడం కర్తవ్యంగా పెట్టుకున్నామని సీఎం వెల్లడించారు.

# విభజన అంశాలే అజెండా

## నేడు తెలుగు రాష్ట్రాల సీఎంల భేటీ

- హైదరాబాద్‌లోని ప్రజాభవన్ వేదిక
- సీఎస్, సీఎంఓ అధికారులు కూడా రావాలన్న చంద్రబాబు
- పూర్తి వివరాలతో నోట్ సిద్ధం చేయాలని ఆదేశం



అమరావతి: తెలుగు రాష్ట్రాల్లో ఇప్పుడు అందరి చూపు ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రుల భేటీపైనే నెలకొంది. పదేళ్లుగా అపరిష్కృతంగా ఉన్న విభజన సమస్యల పరిష్కారమే ఎజెండాగా ముఖ్యమంత్రులు సమావేశం కాబోతున్నారు. శనివారం సాయంత్రం ఆరు గంటలకు హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో ఏపీ సీఎం చంద్రబాబు, తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి భేటీ కానున్నారు. విభజన సమస్యల పరిష్కారం దిశగా గతంలో ముఖ్యమంత్రులు ఎవరూ భేటీ కాని నేపథ్యంలో చంద్రబాబు, రేవంత్ రెడ్డి మొదటిసారిగా సమావేశం కానుండటం ఆసక్తికరంగా మారింది. ముఖ్యంగా వీరి భేటీలో షెడ్యూల్ 9, 10లో పొందుపరిచిన విభజన అంశాలపై చర్చ జరగనున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే విద్యుత్ సంస్థల బకాయిల విషయంలో రెండు రాష్ట్రాల మధ్య వివాదాలు ఉన్నాయి. 24వేల కోట్లు ఏపీ సర్కార్ చెల్లించాలని తెలంగాణ చెబుతుండగా.. 7వేల కోట్లు తెలంగాణ సర్కార్ తమకు ఇవ్వాల్సి ఉందని ఏపీ చెబుతోంది. దీంతో ఈవిషయంలో ఇరు రాష్ట్రాల మధ్య పీటముడి నెలకొనడంతో..శనివారం జరగబోయే భేటీలో ఈ అంశంపై చర్చించనున్నట్లు తెలుస్తోంది. ఏపీ భవన్, మైనింగ్ కార్పోరేషన్‌కు సంబంధించిన విభజన వివాదాలు పరిష్కారం అయ్యాయి.ఇక, షెడ్యూల్ 9లోని 91సంస్థల అప్పులు, ఆస్తులు, నగదు నిల్వల పంపిణీపై కేంద్ర హోం శాఖ షీలాబేడీ కమిటీ వేసింది. వీటిలోని 68 సంస్థలకు సంబంధించి ఎలాంటి అభ్యంతరాలు వ్యక్తం కాకపోగా, 23సంస్థల పంపిణీపై రెండురాష్ట్రాల మధ్య ఏకాభిప్రాయం కుదరలేదు. షెడ్యూల్ 10లో ఉన్న 142 సంస్థల్లో తెలుగు అకాడమీ, తెలుగు యూనివర్సిటీ, అంబేద్కర్ యూనివర్సిటీ వంటి 30సంస్థల పంపిణీపై ఇంకా వివాదాలు ఉన్నాయి. దీంతో తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు విభజన వివాదాలకు సంబంధించి పరిష్కారం దిశగా ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటారు అన్నది ఆసక్తికరంగా మారింది.

రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రుల చర్చలకు ఏపీ ప్రభుత్వ యంత్రాంగం సిద్ధమైంది. విభజన సమస్యలపై ఏపీ ప్రభుత్వ వాదనకు సంబంధించి నోట్ సిద్ధం చేయాలని సీఎం చంద్రబాబునాయుడు ఆదేశాలుజారీ చేశారు. చీఫ్ సెక్రటరీతో పాటు, సీఎంఓ అధికారులను కూడా హైదరాబాద్ రావాల్సిందిగా చంద్రబాబు ఆదేశించారు. గతంలో జరిగిన చర్చల్లో ప్రతిష్టంభన ఎక్కడ ఏర్పడింది... ఇప్పుడు పరిష్కరించాల్సిన అంశాలపై సమగ్ర నివేదిక రూపొందించాలని అధికారులను సీఎం ఆదేశించారు. విద్యుత్ బకాయిలపై కోర్టుల్లో వ్యాజ్యాలు, ఆస్తుల పంపిణీ పై కోర్టుల్లో ఉన్న పిటిషన్ల వివరాలను కూడా సేకరించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు.

### అమరావతికి ఎంపీ అప్పలనాయుడు విరాళం



న్యూఢిల్లీ: రాజధాని అమరావతి నిర్మాణానికి విజయనగరం టీడీపీ ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు తన తొలినెల జీతాన్ని విరాళంగా ఇచ్చారు. సీఎం చంద్రబాబునాయుడికి రూ. 1.57లక్షల చెక్కును అందజేశారు. అమరావతిపై ప్రేమను చాటుకుని రాజధాని నిర్మాణానికి విరాళమిచ్చిన ఎంపీని చంద్రబాబు అభినందించారు.

## అక్రమ రవాణాను నియంత్రించాలి

- చెక్‌పోస్టుల పునరుద్ధరణకు చర్యలు చేపట్టాలి
- రవాణా శాఖలో ఆదాయాన్ని పెంచాలి
- కమిషనర్‌కు మంత్రి మండిపల్లి సూచనలు

విజయవాడ: అమరావతిలోని తన క్యాంపు కార్యాలయంలో శుక్రవారం రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డిని శుక్రవారం రవాణా శాఖ కమిషనర్ మనీష్‌కుమార్ సిన్హా మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి ఆ శాఖకు సంబంధించిన పలు ముఖ్యమైన విషయాలను అడిగి తెలుసుకున్నారు. చెక్‌పోస్టులను పునరుద్ధరించి కరెన్సీ, మద్యం, ఇతర వస్తువుల అక్రమ రవాణాను నిరోధించాలని సూచించారు. గంజాయి, ఇతర మాదక ద్రవ్యాలను నిషేధం.. అక్రమ రవాణాను అరికట్టేలా చర్యలు తీసుకోవడంపై చర్చించారు. స్మగుల్ గూడ్స్/ప్రజా పంపిణీ సరుకుల అక్రమ రవాణా నియంత్రణ, సరిహద్దులు పంచుకునే రాష్ట్రాలు, చెక్ పోస్టులను కట్టుదిట్టం చేయడం, రవాణా శాఖలో నష్టాన్ని నియంత్రించి ఆదాయం పెంచడం, అంత రాష్ట్ర రవాణా ఒప్పందాలు, విభజన సమస్యలు ఏవైనా ఉంటే వాటిని ఏ విధంగా అధిగమించాలి అనే అంశాలపై సూచనలు చేశారు. పాఠశాలలు, కళాశాలల వాహనాల ఫిట్‌నెస్ సర్టిఫికెట్లను సంబంధిత అధికారులు ర్యాండమ్‌గా తనిఖీ చేసి చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రమాద రహిత రాష్ట్రంగా చేయడం, ప్రైవేట్ ట్రాన్స్‌పోర్ట్ ఆపరేటర్లపై తనిఖీలు నిర్వహించి పొరపాట్లు ఉంటే తక్షణమే చర్యలు తీసుకోవడం వంటి అంశాలపై కూడా చర్చించారు.

## అప్పుల్లో కూరుకుపోయాం

# ఆర్థికంగా చేయూత ఇవ్వాలి

- ఆర్థిక మంత్రి నిర్మలకు ఏపీ సీఎం చంద్రబాబు వినతి





న్యూఢిల్లీ: గత ప్రభుత్వ నిర్ణయాలు, అస్తవ్యస్థ విధానాల కారణంగా రాష్ట్రం పీకల్లోతు అప్పుల్లో కూరుకుపోయిందని, ప్రస్తుతం ఆర్థిక ఇబ్బందులలో ఉందని కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతా రామన్‌కు ఏపీ సీఎం చంద్రబాబునాయుడు వివరించారు. ఆర్థికంగా తమ రాష్ట్రాన్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. రెండు రోజుల ఢిల్లీ పర్యటన సందర్భంగా తొలిరోజు ప్రధాని మోదీతో పాటు కేంద్ర మంత్రులు అమిత్ షా, గడ్కరీ, పీయూష్ గోయల్, శివరాజ్ సింగ్ చౌహాన్, మనోహర్ లాల్ ఖట్టర్, హర్ దీప్ సింగ్, ఆర్థిక సంఘం చైర్మన్‌లతో భేటీ అయిన చంద్రబాబు రెండోరోజు శుక్రవారం కేంద్రమంత్రులు నిర్మలా సీతారామన్, రాజ్‌నాథ్ సింగ్, జేపీ నడ్డా, నీతీ ఆయోగ్ సీఈవోలతో పాటు పలువురు పారిశ్రామిక దిగ్గజాలు, కేంద్ర ప్రభుత్వ పెద్దలతో భేటీ అయ్యారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో జరిపిన భేటీలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కేంద్రం నుంచి తగినంత సహాయం చేయాలని కోరారు. రాష్ట్ర ఆర్థిక అవసరాలపై రూపొందించిన వినతిపత్రాన్ని ఆమెకు అందజేశారు. ఏపీకి నిధుల కేటాయింపులు ఎందుకు పెంచాలో అందులో వివరించారు. సుమారు గంట పాటు వివిధ అంశాలపై కేంద్రమంత్రితో సీఎం చర్చించారు. అప్పుల భారంతో ఉన్న రాష్ట్రాన్ని ఆదుకోవాలని.. పలు ప్రాజెక్టులకు ఆర్థికసాయం అందించాలని చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. పోలవరం, అమరావతితో పాటు వెనుకబడిన ప్రాంతాలకు నిధులు కేటాయించాలని కోరారు. గత ఐదేళ్లలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గాడి తప్పిందని వివరించారు.

2023-24లో రాష్ట్ర అప్పులు జీఎస్డీపీలో 33.32 శాతానికి చేరుకున్నాయని తెలి పారు. 2019-20లో అది 31.02శాతమే ఉందని సీఎం గుర్తుచేశారు. పెండింగ్‌లో ఉన్న విభజన అంశా లను పరిష్కరించాలని నిర్మలను చంద్రబాబు కోరారు. సీఎం విజ్ఞప్తిపై కేంద్రమంత్రి సానుకూలంగా స్పందిం చారు. వీలైనంతవరకు కేంద్రం నుంచి ఆర్థిక భరోసా అందిస్తామని నిర్మలా సీతారామన్ హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో ఏపీకి చెందిన కేంద్రమంత్రులు రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, ఎన్డీయే ఎంపీలు పాల్గొన్నారు.

అనంతరం కేంద్రమంత్రులు రాజ్‌నాథ్ సింగ్, జేపీ నడ్డాలతో చంద్రబాబు భేటీ అయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన వివిధ అంశాలపై వారితో చర్చించారు. ముఖ్యంగా రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని కోరారు. అలాగే ఈ నెల నాలుగో వారంలో కేంద్ర బడ్జెట్ సమావేశాలు జరగనుండగా.. అందులో ఏపీకి ఇచ్చే ప్రాధాన్యతపై చర్చించారు. తరువాత ఢిల్లీలోని మాజీ ఎంపీ గల్లా జయదేవ్ నివాసంలో కేంద్ర సోషల్ జస్టిస్ మినిస్టర్ రాందాస్ అథావలేతో చంద్రబాబు భేటీ అయ్యారు ఈ సందర్భంగా నూతనంగా ముఖ్యమంత్రి పదవి చేపట్టి ఢిల్లీ వచ్చిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని రాందాస్ అథావలే ఘనంగా సన్మానించారు.

చంద్రబాబుతో సమావేశం తమకు ఆనందం కలిగించిందని కేంద్ర మంత్రులు సోషల్ మీడియాలో స్పందించగా, చంద్రబాబు కూడా వినమ్రంగా బదులిచ్చారు. కేంద్రమంత్రులతో సమావేశం సంతృప్తికరంగా సాగిందని తెలిపారు. వికసిత భారత్, వికసిత ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా ఆలోచనలు పంచుకున్నామని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్ నిర్మాణం కోసం కేంద్రం నుంచి సంపూర్ణ సహాయసహకారాలు లభ్యమవుతాయన్న నమ్మకం ఉందని స్పష్టం చేశారు.





# యుద్ధప్రాతిపదికన ప్రాజెక్టుల నిర్వహణ పనులు

- ఖరీఫ్‌లో శివారు భూములకు సాగునీరు అందజేస్తాం
- రెండు, మూడురోజుల్లో కృష్ణా డెల్టాకు పట్టిసీమ నీరు
- గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో పులిచింతలలో నీరు ఖాళీ
- గుండ్లకమ్మ, పులిచింతల, అన్నమయ్య ప్రాజెక్టుల గేట్లు కూడా కొట్టుకుపోయాయి...
- రాష్ట్ర జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడు



అమరావతి: రాష్ట్రంలో నీటి పారుదల ప్రాజెక్టుల నిర్వహణ పనులను యుద్ధ ప్రాతిపదిన చేపడుతున్నట్లు రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. వర్షాకాలంలో నీటి పారుదల ప్రాజెక్టుల నిర్వహణ విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై జలవనరుల శాఖ ఇంజనీర్లతో సచివాలయంలో శుక్రవారం మంత్రి సమీక్షిం చారు. అనంతరం విలేఖరులతో మాట్లాడుతూ వర్షాకాలంలో పెద్దఎత్తున వరద నీరు ప్రాజెక్టుల్లోకి చేరనున్న నేపథ్యంలో ఇన్ ఫ్లో, అవుట్ ఫ్లో, గేట్లు, లాక్‌ల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. వర్షాకాలంలో కురిసే ప్రతి నీటి బొట్టును ఒడిసి పడుతూ ప్రాజెక్టుల పరిధిలోని శివారు ఆయకట్టు భూమికి కూడా సాగు నీరు అందే విధంగా కాలువల్లో పేరుకుపోయిన తూము కాడ, చెత్తాచెదారాన్ని వెంటనే తొల గించే పనులను చేపట్టాలని, అందుకు అవసరమైన నిధుల అంచనాలను రూపొందించాలని ఆదేశించినట్లు చెప్పారు. జల వనరులను పూర్తిస్థాయిలో నిల్వ చేసుకుని ఖరీఫ్‌లో శివారు భూములకు కూడా సాగునీరు అందజేయాలనే లక్ష్యంతో యుద్ధప్రాతిపదికన నిర్వహణ పనులను చేపడుతున్నామని వివరించారు. ప్రాజెక్టుల పరిధిలో ఆయకట్టు భూములకు ప్రణాళికా బద్ధంగా నీటిని సరఫరా చేసేందుకు ప్రణాళికలను రూపొందిస్తున్నట్లు తెలిపారు.

### ప్రాజెక్టులపై గత ప్రభుత్వం నిర్లక్ష్యం

గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే గుండ్లకమ్మ, పులిచింతల, అన్నమయ్య ప్రాజెక్టుల గేట్లు కొట్టుకుపోయాయని, పులిచింతల ప్రాజెక్టులో నిల్వఉండాల్సిన 30 నుంచి 40 టీఎంసీ లకు బదులు కేవలం 0.5 టీఎంసీల నీరు మాత్రమే నిల్వ ఉందని, ఇటువంటి పరిస్థితులు తమ ప్రభుత్వంలో పునరావృతం కాకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు వివరించారు.

పులిచింతల ప్రాజెక్టులో తగిన స్థాయిలో నీటి నిల్వలు లేకపోవడం, పట్టిసీమ ప్రాజెక్టును నిర్లక్ష్యం చేసిన కారణంగా నేడు కృష్ణా డెల్టాలో తాగునీటి సమస్య తలెత్తడానికి కూడా గత ప్రభుత్వమే కారణమన్నారు. నాలుగేళ్లుగా పట్టిసీమ నిర్వహణ పనులు చేపట్టకపోవడంతో గేట్లు, బోల్టులు కూడా తుప్పుపట్టి పోవడంతో పాటు లీకేజీలు ఎక్కువగా ఉన్నాయన్నారు. పట్టిసీమ ఎత్తిపోతల పథకం కింద 24 పంపుల్లో మూడు పంపులతో పథకాన్ని ప్రారంభించి ప్రస్తుతం 15 పంపులు పనిచేస్తున్నాయని, రానున్న మూడు, నాలుగురోజుల్లో మొత్తం 21 పంపులు పనిచేసే అవకాశం ఉందని వెల్లడిరచారు. ఫలితంగా రానున్న రెండు, మూడు రోజుల్లో పట్టిసీమ నీరు కృష్ణా డెల్టాకు చేరే అవకాశం ఉందని వివరించారు. గత ప్రభుత్వ హయాంలో ప్రాజెక్టుల నిర్వహణకు ఏ మేరకు నిధులు వెచ్చించారో అన్న విషయాన్ని ఆరా తీస్తున్నామని, ఈ ఏడాది ఎంత మేరకు నిధులను వెచ్చించగలమో అంచనా వేస్తున్నామన్నారు. తక్కువ వ్యయంతో ఎక్కువ ఆయకట్టుకు నీరు అందించే ప్రాజెక్టుల నిర్వహణ పనులను ప్రాధాన్యతా క్రమంలో చేపట్టనున్నట్లు తెలిపారు.

చైతన్యరథం

## నాయకుడు - ప్రతినాయకుడు

**మంత్రి నారా లోకేష్ ఆసక్తికర ట్వీట్**

అమరావతి(చైతన్యరథం): మాజీ ముఖ్యమంత్రి జగన్‌పై రాష్ట్ర విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఎక్స్‌లో వ్యంగ్యాస్త్రాలు సంధించారు. రాష్ట్ర ప్రయోజ నాల కోసం చంద్రబాబు ప్రయత్నాలు, హింసా రాజ కీయాలను ప్రోత్సహించే జగన్ తీరును పోల్చుతూ లోకేష్ శుక్రవారం ఆసక్తికర ట్వీట్ చేశారు.

నాయకుడి తొలి పర్యటన అంటూ చంద్రబాబు ఢిల్లీ టూర్‌ను ప్రస్తావించిన నారా లోకేష్.. ప్రతి నాయకుడి తొలి జిల్లా పర్యటన అంటూ నెల్లూరు జైలుకు వెళ్లి పిన్నెలి రామకృష్ణారెడ్డిని జగన్ పరామర్శించడాన్ని ఎత్తిచూపారు.

అధికారులు, ఎంపీలు, రాష్ట్రమంత్రులతో కలిసి చంద్రబాబు ఢిల్లీలో కేంద్రమంత్రులతో సమావేశమ య్యారు. రాష్ట్రానికి రావాల్సిన ప్రాజెక్టులు, నిధులపై చర్చించారు. ప్రధానిని కలిసి ఇవీ నిర్దిష్టంగా రాష్ట్ర తక్షణ అవసరాలు అని విన్నవించారు. కానీ ప్రతినాయ కుడు మాత్రం... అక్ర మాలు, అరాచకాలలో ఆరితేరి, చివరికి పాపం పండి జైల్లో ఉన్న మాజీ ఎమ్మెల్యేని పరామర్శించారు.ఎన్నికల ఫలితాల తర్వాత మాజీ సీఎం పెట్టుకున్న తొలి పర్యటన నెల్లూరు జిల్లా జైలు అంటూ లోకేశ్ విమర్శించారు.

ఇక, ఏపీ సీఎం మలి పర్యటన అంటూ శనివారం హైదరాబాద్‌లో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డితో భేటీ అంశాన్ని లోకేష్ ప్రస్తావించారు. అదే సమయంలో జగన్ మలి పర్యటన పోక్సో చట్టం కింద అరెస్టయిన వైసీపీ మాజీ ఎమ్మెల్యేకు పరామర్శ అయ్యుంటుందని వ్యంగ్యం ప్రదర్శించారు.

శనివారం తెలంగాణ ముఖ్యమంత్రితో ఏపీ సీఎం చంద్రబాబు భేటీ అవుతున్నారు. విభజన చట్టంలో ఉన్న పెండింగ్ సమస్యల పరిష్కారానికి ప్రయత్నిస్తున్నారు. రాష్ట్ర హక్కుల కోసం పోరాడుతున్నారు. మరి 11 సీట్లు వచ్చిన పార్టీ అధ్యక్షుడి మలి పర్యటన... బాలికలను లైంగికంగా వేధించి పోక్సో చట్టం కింద అరెస్టయి కర్నూలు జైలులో ఉన్న తమపార్టీ మాజీ ఎమ్మెల్యేకు పరామర్శ కావచ్చేమో అంటూ లోకేష్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు.

### ఎమ్మెల్సీలుగా రామచంద్రయ్య, హరిప్రసాద్ ఏకగ్రీవం



అమరావతి: ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీలుగా సీ రామచంద్రయ్య, పీ హరిప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ ఇద్దరి నుంచి మాత్రమే నామినేషన్లు రావడంతో ఎన్నిక ఏకగ్రీవమైందని రిటర్నింగ్ అధికారి ప్రకటించారు. సార్వత్రిక ఎన్నికలకు ముందు ఎమ్మెల్సీలుగా ఉన్న సీ రామచంద్రయ్య, షేక్ మహ్మద్ ఇక్బాల్ వైసీపీకి రాజీనామా చేసి టీడీపీలో చేరారు. వారిలో ఇక్బాల్ ఎమ్మెల్సీ పదవికీ రాజీనామా చేయగా, రామచంద్రయ్య పై అనర్హత వేటు పడింది. దాంతో ఖాళీ అయిన రెండు ఎమ్మెల్సీ స్థానాలు ప్రస్తుతం ఉప ఎన్నికలు లేకుండానే ఏకగ్రీవమయ్యాయి. టీడీపీ సీనియర్ నేత సీ రామచంద్రయ్యకు మరోసారి ఎమ్మెల్సీగా అవకాశం కల్పించింది. మరో స్థానాన్ని జనసేన అధినేత, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు రాజకీయ కార్యదర్శిగా ఉన్న పీ హరిప్రసాద్ అభ్యర్థిత్వాన్ని ఖరారు చేశారు. శాసనసభలో ఎన్డీఏ కూటమికి ఉన్న సంఖ్యాబలం దృష్ట్యా ఎమ్మెల్సీలుగా వారిద్దరి ఎన్నిక లాంఛనంగా పూర్తయింది.

# పారిశ్రామికవేత్తల్లో నమ్మకాన్ని పెంచేలా చర్యలు

- పూర్వపు ఇన్వెస్ట్‌మెంట్ పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకురండి
- విశాఖ, పరిసరాల్లో భూలభ్యతపై నివేదిక ఇవ్వండి
- ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ అధికారులకు మంత్రి లోకేష్ ఆదేశం



అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న ఐటీ, ఎలక్ట్రానిక్స్ కంపెనీలతోపాటు కొత్తగా రావడానికి ఆసక్తిచూపే పరిశ్రమదారుల్లో నమ్మకాన్ని పెంపొందించడానికి అధికారులు చర్యలుచేపట్టాలని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ఆదేశించారు. ఉండవల్లిలోని నివాసంలో ఐటీ, ఎలక్ట్రానిక్స్‌శాఖల ప్రస్తుత స్థితి, కొత్త పరిశ్ర మల ఏర్పాటుకు గల అవకాశాలపై శుక్రవారం సమీక్షించారు. రాష్ట్రంలో కొత్తగా ఐటీ, ఎల క్ట్రానిక్స్ పరిశ్రమలను ఆకర్షించడానికి మెరుగైన విధానాల తో నూతన ఐటీ పాలసీని తీసుకురానున్నామని, ఇందుకోసం ఇన్వెస్టర్స్ ఫ్రెండ్లీ ప్రణాళికలు రూపొం దించాలని సూచించారు. ఐటీ,ఎలక్ట్రానిక్స్ రంగంలో పెట్టుబడుల పర్యవేక్షణకు గతంలో (2019కి ముందు) ఉన్న పోర్టల్‌ను మరింత మెరుగ్గా తీర్చిదిద్ది అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. విశాఖ పట్నంలో ఐటీ పరిశ్రమల ఏర్పాటుకు అందుబాటు లో ఉన్న ప్లగ్ అండ్ ప్లే ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌పై నివేదిక ఇవ్వాలని అధికారులను కోరారు. అదేవిధంగా విశాఖ, పరిసరాల్లో కొత్తగా పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు ఆసక్తి చూపే పారిశ్రామికవేత్తలకు ఏ మేరకు భూమి అందుబాటులో ఉందో పూర్తి వివరాలతో నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ఐటీ, ఎలక్ట్రానిక్స్ రంగ పారిశ్రామికవేత్తలతో సమావేశమై వారి సమస్యలు, అవసరాలను తెలుసుకొని పరిష్కరించాలన్నారు. పారిశ్రామికవేత్తలతో స్నేహ పూర్వకంగా వ్యవహరించాలన్నారు. ఈ సమావేశం లో ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల కార్యదర్శి కోన శశిధర్, జేడీ (ప్రమోషన్స్) సూర్జిత్ సింగ్, ఆంధ్రప్రదేశ్ ఇన్నొవేషన్ సొసైటీ సీఈఓ అనిల్‌కుమార్,ఎపిటా జనరల్ మేనేజర్ విజయకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అథ్లెట్లు ఒలింపిక్స్‌లో పాల్గొనటం గర్వ కారణం

**సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ అభినందనలు**



అమరావతి(చైతన్యరథం): ఈ నెల 26 నుంచి ప్యారిస్‌లో జరగనున్న ఒలింపిక్స్ పోటీల్లో రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న అథ్లెట్లకు ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి లోకేష్ అభి నందనలు తెలియజేశారు. జులై 26 నుంచి ఆగస్టు 11వరకు పారిస్ నగరంలో ఒలింపిక్స్ క్రీడా సంరం భం జరగనుంది. ఈసారి పారిస్ ఒలింపిక్స్‌లో పాల్గొనే భారత బృందంలో ఏపీకి చెందిన జ్యోతి యర్రాజి, దండి జ్యోతిక శ్రీ. అనే ఇద్దరు మహిళా అథ్లెట్లు కూడా ఉన్నారు.

ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఎక్స్ వేదికగా వారికి అభినందనలు తెలిపారు. జ్యోతిక శ్రీ, జ్యోతి యర్రాజి ఫ్రాన్స్‌లో జరిగే ఒలింపిక్స్‌లో పాల్గొనబోతుండడం ఆంధ్రప్రదేశ్‌కు గర్వకారణమని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. పేద కుటుం బాల నుంచి వచ్చిన ఈ ఆణిముత్యాలు క్రీడా జగత్తు లో ఎనలేని కీర్తిప్రతిష్ఠలు సాధించాలని, రాష్ట్రానికి, దేశానికి పేరు తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నానని చంద్రబాబు ట్వీట్ చేశారు.

మంత్రి లోకేష్‌కూడా ట్విట్టర్ వేదికగా స్పంది స్తూ... ఏపీ నుంచి జ్యోతి యర్రాజి, డీ జ్యోతికాశ్రీ ప్యారిస్ ఒలంపిక్స్‌లో ప్రాతినిధ్యం వహించడం గర్వంగా ఉందన్నారు. ఏళ్ల తరబడి చేసిన శ్రమకు, కఠోర సాధనకు ఫలితం లభించే సమయం ఇప్పుడు వారికి వచ్చిందన్నారు.

పోరాటపటిమను వదలకుండా వారు చేస్తున్న కృషికి అభినందనలు తెలియజేస్తున్నానన్నారు. వారు ఒలింపిక్స్‌లో పతకం సాధించి తామంతా గర్వపడేలా చేయాలని ఆకాంక్షస్తున్నానన్నారు. వారు ఓటమిని అంగీకరించే అథ్లెట్లు కాదని, అచంచలమైన పట్టుదలతో రాణిస్తారని ధీమా వ్యక్తం చేశారు. తప్పకుండా పతకాలు సాధించి ఒలింపిక్స్ కల నెరవేర్చుకుంటారన్న నమ్మకం తనకుందని లోకేశ్ పేర్కొన్నారు. తామందరినీ గర్వపడేలా చేయా లని, ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలుపు తున్నానని వివరించారు.

## ఈవీఎం ధ్వంసం చేసిన పిన్నెల్లిని వెనకేసుకొస్తారా

- జగన్‌కు అసలు ప్రజాస్వామ్యం అంటే తెలుసా
- మంత్రి వాసంశెట్టి సుభాష్ విమర్శ



అమరావతి: మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామ కృష్ణారెడ్డిని పరామర్శించేందుకు నెల్లూరు జైలుకు వెళ్లిన మాజీ ముఖ్యమంత్రి జగన్ దిగజారుడు రాజకీయాలకు పాల్పడ్డారని కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ధ్వజమెత్తారు. విజయవాడలో ఆయన శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పోలింగ్‌బూత్‌లో ఓటర్లందరి ముందూ ఈవీఎం ధ్వంసానికి పాల్పడ్డారని తెలిపారు. సీసీ కెమెరా ఫుటేజ్‌లో కూడా ఈవీఎం ధ్వంసం చేసినట్టు బయటపడిందన్నారు. అలాంటి నేరస్థుడైన వ్యక్తిని జగన్ ఎలా వెనకేసుకు వస్తారని ప్రశ్నించారు. అసలు ఆయనకు ప్రజా స్వామ్యం అంటే తెలుసా అని నిలదీశారు. పల్నాడు ప్రాంతంలో ఫ్యాక్షన్ రాజకీయాలు నడిపి అనేక మందిని చంపిన పిన్నెల్లిని జగన్ వెనకేసుకు వచ్చారని.. దీనిని బట్టే ఆయన నైజం ఏమిటో తెలిసిపోతోందన్నారు.

ములాఖత్‌ల పరిమితి ముగిసినా జగన్‌కు తమ ప్రభుత్వం ములాఖత్ అవకాశం కల్పించిందన్నారు. ఆర్థిక నేరస్థుడైన జగన్ జైల్లో ఉన్న ఓ ఫ్యాక్షనిస్టును కలిశారని...ఇలాంటి నైజం వల్లే 151 సీట్ల నుంచి 11 సీట్లకు దిగిపోయారని వ్యాఖ్యలు చేశారు.

అధికారుల్లో ఇంకా వైసీపీ వాసనలు పోలేదని. త్వరలోనే అన్ని చోట్లా ప్రక్షాళన జరుగు తుందన్నారు. జగన్ ఇక తన సమయాన్ని జైళ్లకు వెళ్లి పలకరింపులకే వెచ్చించాల్సి ఉంటుందని ఎద్దేవా చేశా రు. సజ్జలరెడ్డి, ధనుంజయ్ రెడ్డి లాంటి వారి కోసమే జగన్ ఇక ఓదార్పు యాత్రలు చేయాలంటూ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఎద్దేవా చేశారు.

## శ్రీవారి ఆభరణాలు భద్రమేనా?

- సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి
- బీజేపీ నేత భానుప్రకాష్‌రెడ్డి డిమాండ్

తిరుమల: గత ఐదేళ్ళ వైసీపీ పాలనలో ధార్మిక క్షేత్రాన్ని..అధార్మిక క్షేత్రంగా మార్చేశారని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి భానుప్రకాష్‌రెడ్డి విమర్శలు గుప్పిం చారు. తిరుమలలో శుక్రవారం ఉదయం శ్రీవారిని దర్శించుకున్న ఆయన అనంతరం మీడియాతో మాట్లా డుతూ.. ప్రపంచ హిందూ ధార్మిక క్షేత్రమైన తిరుమలను వైసీపీ అధర్మ క్షేత్రంగా మార్చిందని ధ్వజమెత్తారు. శ్రీవారి క్షేత్రంలో టిక్కెట్లు, గదులు, ఇంజనీరింగ్ పనుల్లో అవినీతి రాజ్యమేలిందన్నారు. శ్రీవారి ఆభరణాలు భద్రమేనా అనే అనుమానం భక్తుల్లో కలుగుతోందన్నారు. గతంలో టీటీడీ చైర్మన్‌గా పనిచేసిన భూమన కరుణాకర్‌రెడ్డిపై తనకు నమ్మకం లేదని,హైకోర్టు సిట్టింగ్ జడ్జి ద్వారా శ్రీవారి ఆభరణాలను తనిఖీ చేయించి.. భక్తుల అనుమానాలను నివృత్తి చెయ్యాలని డిమాండ్ చేశారు. శ్రీవారి ఆభరణాలను తనిఖీ చెయ్యడంతోపాటు టీటీడీలో గత ఐదేళ్లలో జరిగిన అవినీతిపై విచారణ జరిపించాలని సీఎం చంద్రబాబుకు ఫిర్యాదు చేస్తామన్నారు. టీటీడీలో అవినీతి రాజ్యమేలినా టీటీడీ విజిలెన్స్ మాత్రం మొద్దునిద్ర పోతోందని విమర్శించారు. టీటీడీలో అవినీతిపై రాష్ట్ర విజిలెన్స్ అధికారులు తనిఖీలు నిర్వహిస్తు న్నా.. టీటీడీ అధికారుల నుంచి సహాయ నిరాకరణ ఎదురవు తోందని భానుప్రకాష్‌రెడ్డి పేర్కొన్నారు. దర్శన టికెట్ల నుంచి ఇంజినీ రింగ్ పనుల వరకు అన్నింటిలోనూ వైసీపీ నేతలు అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపిం చారు. వందల కోట్ల రూపాయలను కమీషన్ల రూపంలో దండుకున్నారని చెప్పారు.

# ప్రజాప్రతినిధి అంటే సేవకుడని నిరూపిస్తున్న లోకేష్



- ప్రజాదర్బార్‌తో సరికొత్త సాంప్రదాయానికి యువనేత నాంది
- 12వ రోజు మంత్రి నారా లోకేష్‌ను కలిసి విన్నపాలు



అమరావతి (చైతన్యరథం): ప్రజాప్రతినిధి అంటే సేవకుడని నిరూపిస్తూ కష్టాల్లో ఉన్న ప్రజలకు నేనున్నానని భరోసా ఇస్తున్నారు రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్. కొలువై మంగళగిరి ప్రజల కోసమని మొదలు పెట్టిన ప్రజాదర్బార్‌కు నేడు రాష్ట్రవ్యాప్తంగా వినతులు వెల్లువెత్తుతున్నాయి. కేసులు, వివిధరకాలు పింఛన్లు మంజూరులోగానే తమ బాధ్యత తీరినట్లుగా భావించకుండా సంబంధిత వినతిపత్రాలను ఆయా శాఖలకు పంపి పరిష్కరించేందుకు ప్రత్యేకమైన యంత్రాంగాన్ని లోకేష్ ఏర్పాటు చేశారు. దీంతో లోకేష్ నిర్వహిస్తున్న ప్రజాదర్బార్‌కు వెళితే తమ సమస్యల పరిష్కారం లభిస్తుందని ప్రజలు బలమైన నమ్మకం ఏర్పడింది. ఉండవల్లి నివాసంలో 12వ రోజు శుక్రవారం కొనసాగిన 'ప్రజాదర్బార్'కు మంగళగిరితోపాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు తమసమస్యలను చెప్పుకునేందుకు భారీగాతరలివచ్చారు. యువనేతను నేరుగా కలిసి తమసమస్యలు విన్నవిస్తూ పెన్షన్ల కోసం వృద్ధులు, వికలాంగులు, మహిళలు, ఉద్యోగాల కోసం యువత, సమస్యల పరిష్కారంకోసం వివిధవిభాగాల ఉద్యోగాలు, విద్య, వైద్యసాయం కోసం సామాన్యులు, తాము ఎదుర్కొంటున్న కష్టాలనుంచి గట్టెక్కించమని బాధితులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఆయా సమస్యలను విన్న మంత్రి లోకేష్ పరిష్కారానికి కృషిచేస్తానని హామీ ఇచ్చారు.

### గంజాయి మత్తులో దాడులకు పాల్పడుతున్నారు

తాడేపల్లి పట్టణం, సీతానగరం గోశాల కాలనీకి చెందిన పలువురు యువకులు గంజాయి మత్తులో దాడులకు పాల్పడుతూ స్థానికులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, వారిపై తగిన చర్యలు తీసుకోవాలని బాధితులు కే.అంజనేయప్రసాద్, మాచర్ల అఖిల్.. మంత్రి లోకేష్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. స్థానికంగా ఉండే బబ్లూ భరత్ అనే వ్యక్తి గంజాయి మత్తులో కత్తితో దాడి చేయగా తాను తీవ్రంగా గాయపడ్డానని, ఇరుగు పొరుగు వచ్చి ప్రాణాలు రక్షించారని అంజనేయప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. గంజాయి మత్తులో తనపై దాడి చేసిన బబ్లూ భరత్.. సెల్‌ఫోన్, నగదు కూడా లాక్కున్నాడని, తన తల్లిదండ్రులను చావకొడతానని బెదిరించాడని మాచర్ల అఖిల్ వాపోయారు. పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ సరైన స్పందన లేదన్నారు. గంజాయి బ్యాచ్ నుంచి తమకు భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేశారు. సమస్యను విన్న మంత్రి లోకేష్.. గంజాయి బ్యాచ్ ఆగడాలు పూర్తిస్థాయిలో అరికడతామని హామీ ఇచ్చారు.

### ఉద్యోగం కల్పించి ఆదుకోవాలి

విద్యుత్ బిల్లు ఎక్కువొచ్చిందనే కారణంగా గత ప్రభుత్వం తొలగించిన రేషన్ కార్డు, పెన్షన్ పునరుద్ధరించాలని మంగళగిరికి చెందిన పి.వీరభద్రరావు.. లోకేష్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. భర్త చనిపోయిన తనకు వితంతు పెన్షన్ మంజూరు చేసి ఆదుకోవాలని మంగళగిరికి చెందిన చిప్పిరి పార్వతి కోరారు. అంగవైకల్యం బారిన పడిన తనకు దివ్యాంగ పెన్షన్ మంజూరు చేయాలని మంగళగిరికి చెందిన టీ.శ్రీనివాసరావు కోరారు. అనారోగ్యంతో బాధపడుతున్నానని, తన ఇద్దరు పిల్లల చదువు భారంగా మారిందని, ఆర్థిక సాయం చేయాలని ఉండవల్లికి చెందిన వై.దుర్గ కోరారు. డిగ్రీ చదివిన తనకు ఉద్యోగం లేక కుటుంబ పోషణ భారంగా మారిందని, ఏదైనా ఉద్యోగం కల్పించాలని విజయవాడకు చెందిన మదక రమ్య విజ్ఞప్తి చేశారు. మంగళగిరి పరిధిలోని తన కుమార్తెకు దివ్యాంగ పెన్షన్ మంజూరు చేయాలని గుంటుపల్లికి చెందిన వెంపాటి శ్రీనివాస్ కుమార్ విజ్ఞప్తి చేశారు. రాజీవ్ గాంధీ యూనివర్శిటీ ఆఫ్ నాలెడ్జ్ అండ్ టెక్నాలజీలో పనిచేస్తున్న బోధన, బోధనేతర సిబ్బందికి మినిమమ్ టైం స్కేల్ వర్తింపజేయాలని సిబ్బంది విజ్ఞప్తి చేశారు. ఆయా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని యువనేత భరోసా ఇచ్చారు.











చైతన్యరథం

# బాబు రాకతో పులకించిన భాగ్యనగరం

**హైదరాబాద్‌లో చంద్రబాబుకి ఘనస్వాగతం | భారీగా తరలివచ్చిన నేతలు, కార్యకర్తలు**



హైదరాబాద్: ఢిల్లీ పర్యటన ముగించుకుని హైదరాబాద్ వచ్చిన ఏపీ సీఎం చంద్రబాబు నాయుడికి బేగంపేట విమానాశ్రయంలో శుక్రవారం సాయంత్రం తెలంగాణ టీడీపీ నాయకులు, శ్రేణులు, అభిమానులు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. కార్యకర్తల కోలాహలం నడుమ చంద్రబాబు భారీ ర్యాలీగా జూబ్లీహిల్స్‌లోని నివాసానికి చేరుకున్నారు. ఏపీ సీఎంగా బాధ్యతలు చేపట్టిన అనంతరం చంద్రబాబు తొలిసారి నగరానికి వచ్చిన నేపథ్యంలో పార్టీ నేతలు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. వాహనంపై నుంచి ప్రజలకు అభివాదం చేస్తూ చంద్రబాబు ముందుకు సాగారు. ఓ వైపు భారీ వర్షం కురుస్తున్నప్పటికీ లెక్క చేయకుండా అభిమానులు ఉత్సాహంగా ర్యాలీలో పాల్గొన్నారు. ఏ పార్టీకి లేని కార్యకర్తల బలం టీడీపీ సొంతమని, ఎన్నేళ్ళు గడిచినా తెలంగాణలో టీడీపీ క్యాడర్ బలం తగ్గలేదని ఈ ర్యాలీ నిరూపించింది.

















## పిన్నెల్లికి రెండు రోజుల పోలీసు కస్టడీ

మాచర్ల ఈవీఎం ధ్వంసం, హత్యాయత్నం కేసుల్లో అరెస్టయి నెల్లూరు సెంట్రల్ జైలులో ఉన్న వైసీపీ నేత, మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని పోలీసు కస్టడీకి ఇచ్చేందుకు న్యాయస్థానం అనుమతించింది. అదనపు విచారణ కోసం పోలీసులు కస్టడీకి ఇవ్వాలని కోరగా మాచర్ల కోర్టు న్యాయమూర్తి అందుకు అంగీకరించారు. దీంతో పిన్నెల్లిని రెండు రోజుల పాటు కస్టడీకి తీసుకొని విచారించనున్నారు. ఈ ఏడాది మే 13న పోలింగ్ రోజు మాచర్ల నియోజకవర్గంలో పిన్నెల్లి రెచ్చిపోయారు. రెంటచింతల మండలం పాల్వాయిగేటు పోలింగ్ కేంద్రంలో ఈవీఎంను ధ్వంసం చేశారు. బయటకు వచ్చిన సమయంలో చెరుకూరి నాగశిరోమణి అనే మహిళ నిలదీయడంతో ఆమెను తీవ్రంగా హెచ్చరిస్తూ దుర్భాషలాడారు. దీనిపై రెంటచింతల పోలీసులు 506, 509 సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఈవీఎం ధ్వంసం చేయడాన్ని అడ్డుకోబోయిన టీడీపీ ఏజెంట్ నంబూరి శేషగిరిరావుపై దాడి చేశారు. దీనిపై ఎమ్మెల్యే, మరో 15 మందిపై సెక్షన్ 307, 147, 148, 120బీ, 324, ఆర్పీఏ 149 యాక్ట్ కింద రెంటచింతల పీఎస్ లో కేసు నమోదైంది. తనను చంపేయాలని పిన్నెల్లి వైకాపా శ్రేణుల్ని ఉసిగొల్పినట్లు శేషగిరిరావు ఫిర్యాదు చేశారు. ఈ కేసులో రామకృష్ణారెడ్డిని ఏ-1గా చేర్చారు.



## ఎర్రచందనం మాఫియా పెద్ద తలలను పట్టుకోండి

- శేషాచలంలో కొట్టేసిన దుంగలను ఎక్కడ దాచారో గుర్తించండి
- జిల్లాలు, రాష్ట్రాలు దాటిపోతోంది.. నిఘా వ్యవస్థలు పటిష్టం కావాలి
- ఇతర ప్రాంతాలు, నేపాల్‌లో దుంగలను వెనక్కు తెప్పించాలి
- అటవీ అధికారులకు ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ఆదేశం



విజయవాడ: ఎర్రచందనాన్ని అడ్డగోలుగా నరికేసి జిల్లాలు, రాష్ట్రాలు దాటించి విదేశాలకు అక్రమంగా తరలిస్తున్న క్రమంలో నిఘా వ్యవస్థను పటిష్టపరచాలని, అక్రమ రవాణా చేస్తున్న వారిని అరెస్టు చేయడంతో పాటు వారి వెనక ఉన్న పెద్ద తలకాయలను అదుపులోకి తీసుకోవాలని అటవీ శాఖ అధికారులను ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశించారు. ఇటీవల వైఎస్సార్ కడప జిల్లా పొద్దుటూరు జగనన్న కాలనీలో ఎర్ర చందనం దుంగలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కేసు వివరాలను కడప జిల్లా అటవీ శాఖ అధికారులు శుక్రవారం ఉప ముఖ్యమంత్రి కార్యాలయానికి నివేదించారు. జగనన్న కాలనీలో దాచి ఉంచిన డంప్‌లో 158 ఎర్ర చందనం దుంగలు దొరికాయని, వీటి విలువ రూ.1.6 కోట్లు అని నివేదికలో పేర్కొన్నారు. దీంతో పవన్‌కళ్యాణ్ స్పందిస్తూ శేషాచలం అడవుల్లో భారీగా ఎర్రచందనం వృక్షాలను నరికేశారు. ఆ దుంగలను ఎక్కడెక్కడ దాచారో తక్షణమే గుర్తించండి. ఎర్ర చందనం స్మగ్లింగ్ నెట్‌వర్క్‌ను నడిపిస్తున్న పెద్ద తలకాయలను పట్టుకోవాలని ఆదేశించారు. ఈ దిశగా అటవీ, పోలీసు శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అలాగే ఇప్పటివరకు నమోదైన కేసుల వివరాలు అందించాలని ఆదేశించారు. కేసు [illegible] అందుకు కారణాలు పేర్కొనాలని స్పష్టం చేశారు. ఇతర రాష్ట్రాలు, నేపాల్ దేశంలో పట్టుబడ్డ కేసుల్లో అక్కడ ఉండిపోయిన ఎర్ర చందనం దుంగలను తిరిగి తెప్పించేలా ప్రత్యేక దృష్టిసారించాలని సూచించారు.

# పులివర్తి నాని చూపిన ఆప్యాయత మరువలేనిది

- ఎమ్మెల్యే నానిని కలిసిన రాజధాని రైతులు
- నానిపై దాడి జరిగినప్పుడు చలించిపోయామన్న రైతులు
- మొక్కులు తీర్చుకునేందుకు తిరుపతి చేరుకున్న అమరావతి రైతులు



తిరుపతి (చైతన్యరథం): [illegible]

# అవినీతి సామ్రాట్ బిరుదును సార్థకం చేసుకున్న జగన్, వైకాపా : ప్రత్తిపాటి



[illegible]

## ఆయన జగన్ రెడ్డి కాదు..

# 11 సీట్లకే పరిమితమైన లెవన్ మోహన్ రెడ్డి

- టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి ఎద్దేవా

నెల్లూరు (చైతన్యరథం): [illegible]



## బాబును హెచ్చరించే అర్హత జగన్‌కు లేదు

- ఈవీఎంను ధ్వంసం చేసిన పిన్నెల్లిని జగన్ సమర్థించడం అప్రజాస్వామికం
- ముందు వైసీపీ ఉంటుందో లేదో చూసుకో జగన్..
- వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు



వినుకొండ (చైతన్యరథం): [illegible]

## అనునిత్యం మీతోనే నా ప్రయాణం



- ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి

మహానంది (చైతన్యరథం): [illegible]



విజయవాడ తూర్పు నియోజకవర్గంలో 19వ డివిజన్లో టీడీపీ, [illegible]